సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, జూన్ 11 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ విద్య, వైద్యానికి సంబంధించిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడీఎఫ్), రాష్ట్ర అభివృద్ధి నిధులు (ఎంపీ, ఎంబీ), అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు, ఉపాధిహామీ పథకం, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం విడుదల చేసిన నిధులను సకాలంలో వినియోగించి పాఠశాలల్లో అదనపు వసతులు కల్పించాలని ఆయన కోరారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ప్రాధాన్యత గల రహదారి పనులు మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని శ్రీహరి ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 89 పనుల్లో 29 పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చేపట్టిన 33 పనుల్లో తొమ్మిది పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, జాప్యం లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. 1995-96లో నిర్మించిన రహదారులు నేటికి నాణ్యతతో ఉన్నాయని, 2000 సంవత్సరం తర్వాత చేపట్టిన రహదారి పనుల్లో నాణ్యత లేకపోవడానికి కారణం అధికారుల పర్యవేక్షణ లోపమని ఆయన పేర్కొన్నారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో బంజార భవన్ నిర్మాణాలకు నిధులున్నాయని, వెంటనే భవన నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాను ఎమ్మెల్యే కడియం కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో వైద్య, ఆరోగ్య కేంద్రాలు అదనంగా ఉన్నందున వాటిని అవసరమైన చోటుకి మార్చి పేదలకు వైద్య సేవలు అందించాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంగా ఉన్నందున అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ కే రఘువీరారెడ్డి, ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఈఈ డీ వీరభద్రం, పీఆర్ ఈఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మల్కపేటలో విచారణ జరుపుతున్న డీడబ్ల్యూవో జయంతి

## చిన్నారి అస్వస్థతపై అధికారుల విచారణ

### అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన డీడబ్ల్యూవో

నర్మెట, జూన్ 11 : మండలంలోని మల్కపేట అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్డు తిని చిన్నారి అస్వస్థతకు గురైన ఘటనపై మంగళవారం డీడబ్ల్యూవో జయంతి విచారణ చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు అందించిన పౌష్టికాహారంపై విచారణ చేపట్టారు. ఏ రోజు పౌష్టికాహారం అందించారు. ఎప్పుడు కోడిగుడ్డును ఉడకబెట్టి ఇచ్చారు, దీనిపై డాక్టర్లు ఎలాంటి సమాచారం ఇచ్చారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం టీచర్, ఆయాలకు మెమోలు జారీ చేస్తున్నట్లు జయంతి తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్లు ఉన్నారు.

# మోగిన బడిగంట ..

- నేటి నుంచి పాఠశాలల పునః ప్రారంభం
- జిల్లాలో ఈ నెల 19 వరకు కొనసాగనున్న 'బడిబాట'
- పాఠ్యపుస్తకాల పంపిణీకి విద్యాశాఖ ఏర్పాట్లు

(ఫైల్)

జనగామ, జూన్ 11 (నమస్తే తెలంగాణ) : బడిగంట మోగింది.. బుధవారం పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో ఆటపాటలతో సరదాగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టారు. జిల్లాలోని 12 మండలాల్లో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 508 ఉన్నాయి. వీటిలో విద్యార్థులు 35,905 మంది చదువుకుంటున్నారు. కేటగిరీల వారీగా పరిశీలిస్తే ప్రాథమిక పాఠశాలలు 341, ప్రాథమికోన్నత 63, ఉన్నత పాఠశాలలు 104 ఉన్నాయి. వేసవి సెలవుల అనంతరం ఆటపాటలు పక్కనపెట్టి..'పుస్తకాల బరువును' భుజానగట్టి చిన్నారులంతా బడికి వచ్చారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే తల్లిదండ్రుల్లో హడావుడి మొదలైంది. 50 రోజులకు పైగా సెలవుల్లో ఆనందంగా గడిపిన విద్యార్థులు ఇక పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నిర్వహించుకునేందుకు వీలుగా సెలవుల షెడ్యూల్‌ను ప్రభుత్వం ముందుకు జరిపింది. ఈ నెల 2న జెండా ఆవిష్కరణ తర్వాత నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. మరోవైపు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలను రవాణాశాఖ కొనసాగిస్తున్నది. పాఠశాలలు ప్రారంభం కావడంతో పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, నోట్ బుక్స్, వస్తువుల కొనుగోళ్లలో తల్లిదండ్రులు బిజీ అయ్యారు. జిల్లా కేంద్రంతోపాటు గ్రామాలు, మండల కేంద్రాల్లోఎక్కడా చూసినా బడి వస్తువుల కొనుగోళ్ల సందడి కనిపిస్తోంది. యూనిఫాం, ఘూ, కంపాస్‌బాక్స్, టై, బ్యాగు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రిబాక్స్‌లు, వాటర్ బాటిళ్లు, టిఫిన్‌బాక్స్‌లు, సైకిళ్లు కొనుగోళ్లతో దుకాణాల్లో సందడి నెలకొంది.



**ఎమ్మార్సీలో పాఠ్యపుస్తకాల పంపిణీ**

దేవరుప్పుల : మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో పాఠశాలలకు మంగళవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండలంలో 10 ఉన్నత పాఠశాలలు, 7 ప్రాథమికోన్నత, 35 ప్రాథమిక పాఠశాలలుండగా, గత విద్యాసంవత్సరంలో 2020 మంది విద్యార్థులు చదివారు. ఈ విద్యా సంవత్సరానికి అన్ని పాఠ్యాంశాల్లో 9 వేల పాఠ్యపుస్తకాలు విద్యావనరుల కేంద్రానికి చేరాయి. కాగా ఎమ్మార్సీలో విద్యాశాఖ మండల నోడల్ అధికారి ఉపేందర్ పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు అందించారు. మొదటి తరగతికి ఆయా పాఠశాలలో ప్రవేశాలకు బట్టి త్వరలో అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోలి రవీందర్‌రెడ్డి, సిబ్బంది, నర్సింహులు, సీఆర్‌పీ యాకస్వామి, యాకయ్య పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్‌ను కలిసిన సొసైటీ చైర్మన్

శుభాకాంక్షలు తెలుపుతున్న నిమ్మతి మహేందర్‌రెడ్డి

జనగామ, జూన్ 11 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్‌గా ఎన్నికైన వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును జనగామ పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి మంగళవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవీందర్‌రావుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి'

నర్మెట, జూన్ 10 : యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్‌కు చెందిన ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలతో మండల కేంద్రంలో రాస్తారాకో నిర్వహించారు. ఈ సందర్భంగా సోసియేషన్ జిల్లా కోశాధికారి వలబోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సెల్ ఫోన్‌లో ఫొటోలు తీయలేదనే నెపంతో ఫొటోగ్రాఫర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు వలబోజు రమేశ్, గౌరవాధ్యక్షుడు కొంపెల్లి భాస్కర్, జిల్లా కార్యదర్శి గోపగోని శ్రీనివాస్, కంతి చరణ్‌కుమార్, గోల్కొండ లక్ష్మణ్, గొలుసుల కర్ణాకర్, కాసర్ల రాజు, బొడికె వినోద్, చందర్, రాకేశ్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు 105 మంది హాజరు

జనగామ చౌరస్తా, జూన్ 11 : జిల్లా కేంద్రంలోని ఏకశిల ప్రైవేట్ ఐటీఐలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు 105 మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ ఎస్ బ్యాంకులో సీనియర్ ఆఫీసర్స్‌గా 50 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన మేళాలో మొదటి రౌండ్ ఇంటర్వ్యూలో 49 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లో ఫైనల్ ఇంటర్వ్యూ చేసి అభ్యర్థులను పూర్తి స్థాయిలో ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బ్యాంకు టైమ్స్ ప్రో బిజినెస్ డెవెలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ జీ కుమార్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

## 'ఏఈవోలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 11 : మహబూబాబాద్, అదిలాబాద్ జిల్లాల్లో ఏఈవోలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని చాగల్లు గ్రామ రైతువేదిక వద్ద ఏఈవోలు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జీలుగ విత్తనాల పంపిణీలో జరిగిన అవకతవకలపై అదిలాబాద్ జిల్లాలో ఒకరిని, మహబుబాబాద్ జిల్లాలో ముగ్గిరిని అకారణంగా సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి అసలైన దోషులను శిక్షించాలని, ఎవరో చేసిన తప్పులకు ఏఈవోలను బాధ్యులను చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నర్సింగరావు, దీపక్, అపూర్వ, అనిత, కల్పన, ప్రవళిక, సౌజన్య, రేష్మ, సుశ్మిత, అఖిల, వినయ్, రేవంత్, యాకూబ్ పాల్గొన్నారు.

## సాంబరాజు రవి కి ఘన నివాళి

జఫర్‌గఢ్, జూన్ 11 : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబరాజు రవి అందించిన సేవలు మరువలేనివని సమితి నాయకులు అన్నారు. సాంబరాజు రవి ప్రథమ వర్ధింతి సందర్భంగా మండలంలోని తిమ్మాపూర్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. రవి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేశ్, మాజీ ప్రజాప్రతినిధులు రవి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతుకు చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

జనగామ చౌరస్తా, జూన్ 11 : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో సిగ్నల్ పాయింట్ పరిసరాలను ఏసీపీ అంకిత్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. అనంతరం గత నెల 16న 'నమస్తే తెలంగాణ'లో 'ఆదమరిస్తే యమపురికే' శీర్షికన ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. హనుమకొండ రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో పాత జలజ వాటర్ ప్లాంట్ పెద్ద మోరీ వద్ద ప్రధాన రహదారి కుంగిపోయి, ప్రమాదకరంగా మారిన పరిస్థితిని పింకేశ్‌కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు కుంగిపోయి ప్రమాదకరంగా మారిన చోట మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సూచిక బోర్డులు ఏర్పాటు చేయించారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బీ ఈఈ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి ఉన్నారు.

## లబ్ధిదారుడికి ఎల్‌వోసీ అందజేత

జఫర్‌గఢ్, జూన్ 11 : మండలంలోని తిడుగుకు చెందిన పులి యాకయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందించారు. పులి యాకయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,75,000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమనన్నారు. పేదల వైద్యానికి అయ్యే ఖర్చును రూ.10 లక్షల వరకు సర్కారు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల నవీన్, హరి ప్రసాద్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దైవ దర్శనం కోసం వెళ్లి యువకుడి మృతి

జనగామ చౌరస్తా, జూన్ 11 : దైవ దర్శనం కోసం వెళ్లిన ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన తాపీ మేస్త్రీ బొట్ల ఇస్తారి-లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు వినయ్‌కుమార్ (23) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. దైవ దర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆలయానికి వెళ్లాడు. మంగళవారం బద్ది పోచమ్మ ఆలయానికి వెళ్లగా గుండెపోటుకు గురయ్యాడు. గమనించిన స్థానికులు వినయ్‌కుమార్ సెల్ ఫోన్‌లో లాస్ట్ డయల్ కాల్‌కు ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అపస్మారక స్థితిలో ఉన్న వినయ్‌కుమార్‌ను వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## రైలు కిందపడి యువకుడు..

రఘునాథపల్లి జూన్ 11 : రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని నిడిగొండ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం జరిగింది. రైల్వే జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా నానాపూర్‌కు చెందిన సుంకరి రవికుమార్(31) మంగళవారం మండల కేంద్రానికి వచ్చాడు. ఈ క్రమంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న జీఆర్‌పీ హెచ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్స్ సుదర్శన్, నరేశ్ ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకున్నారు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు..

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 11 : జీవితంలో గొప్పగా ఎదగడానికి చదువొక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా 1, 5వ తరగతిలో ఎస్సీ విద్యార్థులను ఎంపిక చేసేందుకు లక్కీ డ్రా తీశారు. ఒకటో తరగతిలో 34 మంది, ఐదో తరగతిలో 25 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం ఉచితంగా చదివిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కే దయానందరాణి, డీఈవో రాము, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న గన్ను నర్సింహులు దంపతులు

## పారిశుధ్య కార్మికులకు అన్నదానం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 11 : మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ గన్ను నర్సింహులు దంపతులు మంగళవారం పారిశుధ్య కార్మికులకు అన్నదానం చేశారు. నర్సింహులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ వర్కర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు, మహిళా సంఘం సభ్యులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏటా అన్నదానం చేస్తున్నట్లు వివరించారు.

## నులి పురుగుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జూన్ 11 : నులి పురుగుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు ఒకటి నుంచి 19 ఏళ్లలోపున్న బాలబాలికలందరికీ నులి పురుగు నివారణ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆరు నెలలకు ఒకసారి అల్బెండజోల్ మాత్రలు అందించడం వల్ల నులి పురుగులను నియంత్రించవచ్చని సూచించారు. ప్రతి విద్యా సంస్థలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కింద ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. సరిపడా అల్బెండజోల్ ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు మరింత పెంచాలన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రతిరోజు బయోమెట్రిక్ విధానంలో అటెండెన్స్ వేయాలని ఆదేశించారు. రోస్టర్ ప్రకారం డాక్టర్లు, సిబ్బంది తమ విధులు నిర్వహించాలని తెలిపారు. విధుల్లో అలసత్వంవహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీలను ప్రోగ్రామింగ్ అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రులు, ల్యాబ్‌ల అక్రిడిటేషన్ త్వరితగతిన పూర్తి చేసి నివేదికలు అందజేయాలన్నారు. అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన ప్రచార కార్యక్రమం వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాము, డీఐఈవో ఆంజనేయరాజు, డీడబ్ల్యూవో జయంతి, డీఐవో డాక్టర్ మహేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు.

## టీజీవీఎన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నరేశ్

తాళ్లపల్లి నరేశ్

జఫర్‌గఢ్, జూన్ 11 : తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి నరేశ్‌ను నియమించినట్లు జేఏసీ చైర్మన్ కాటూరి మానవతా రాయ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి నరేశ్ విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని మానవతారాయ్ తెలిపారు. నరేశ్ సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించామన్నారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన మానవతారాయ్, రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్, నాగరాజు, హేమంత్ చౌదరి, దుర్గం వినోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సవరణ**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తేది: 08-06-2024 నందు ప్రచురించబడిన కెనరా బ్యాంకుకు సంబంధించిన వేహికిల్ ఆక్షన్ సేల్ నోటీసు నందు 4వ నెంబరు పేరు సిహెచ్. అశోక్‌కుమార్ తండ్రి: సిహెచ్. రామకిషన్‌కు బదులుగా చిందాలియా అరుణ్, తండ్రి: సిహెచ్. రామకిషన్‌గా చదువుకోగలరు. యజమాని పేరు : చిందాలియా అరుణ్, తండ్రి: రామకిషన్
సం/- ఆథరైజ్‌డ్, కెనరా బాంక్

**CHANGE OF NAME**

I, KOMANDLA DEVENDER REDDY, S/o. KOMANDLA YAKUB REDDY, M/o. KOMANDLA UPENDRA (New Name), previously KOMALLA DEVENDER, S/o. KOMALLA YAKAIAH, M/o. KOMALLA UPENDRA (Old Name), R/o. H.No. 11-12-613, Road No. 13B, "O" City, Warangal Dist.-506002, T.S., and solemnly declare.
NTW-17110

**కావలెను**

HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

## శాంతియుతంగా 'బక్రీద్' జరుపుకోవాలి

జనగామ చౌరస్తా, జూన్ 11 : శాంతియుత వాతావరణంలో ఈ నెల 17న 'బక్రీద్' పర్వదినం జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డు, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టూ ఎనిమల్స్ ఆధ్వర్యంలో వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్‌తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం పశువులను రక్షించాలని తెలిపారు. ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులను వధించడం నేరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ఎల్ మనోహర్, డీవీహెచ్‌వో డాక్టర్ వై నర్సయ్య, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి భక్తుల పూజలు

పాలకుర్తి, జూన్11: మండల కేంద్రంలోని పాటిమీద కొలువుదీరిన ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పూజలు నిర్వహించారు . పలు గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు స్వామివారిని చందనంతో అలంకరించారు. పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు తొలుత గణపతి పూజ, పుణ్యాహవచనం పంచామృత అభిషేకం చేశారు. అర్చకుడు గంగు రఘుశర్మ స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## నేడు కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 11 : కాంగ్రెస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఆయా జిల్లాల డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రతాప్‌రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

# 'మిషన్ భగ